

ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -88 బుధవారం 11 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# సుమోటోగా కేసు నమోదు

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు..

జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం

మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్

మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యు చర్యలు



# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి

ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం

కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్



2లో

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

## అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ

11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల

కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



విజయవాడ,**జూన్10 (జర్నలిస్టు వార్త):**మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, **మిగతా 2లో...**

# ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు



మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ

ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు

మోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన

హైదరాబాద్ :**జూన్10 (జర్నలిస్టు వార్త):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. **మిగతాది 2లో...**

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం

రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్

బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా



హైదరాబాద్,**జూన్10 (జర్నలిస్టు వార్త):**తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు**మిగతాది 2లో...**

# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా



రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం

డిమాండ్ పెరిగినా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ :**జూన్10 (జర్నలిస్టు వార్త):** రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 51,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా బ్యాంకర్లతో ఒప్పందం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు**మిగతాది 2లో...**

# జోర్దార్‌గా బోనాలు

ఇప్పటికేరూ.20కోట్లు కేటాయించిన రాష్ట్రప్రభుత్వం

అధికారులకు మంత్రులు పొన్నం, కొండా సురేఖ దిశానిర్దేశం



3లో.

# సినిమా షూటింగ్ అనుమతులకు సింగిల్ విండో

: తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

థియేటర్లలో ఆహార పదార్థాల అధిక ధరల నియంత్రణకు చర్యలు

ఎఫ్‌డీసీకి కేటాయించిన భూముల ప్రస్తుత స్థితిపై నివేదిక కోరిన ఉపసంఘం

చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీతో తదుపరి భేటీ



2లో.



2లో.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

# విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద భీమా

రాష్ట్ర ప్రజల కోసం పనిచేసే సంస్థల్లో విద్యుత్ సంస్థ ప్రధానమైనదని, ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది కుటుంబాల గురించి వారి యోగ క్షేమాల గురించి ఆలోచించి తీసుకున్న ఈ ప్రమాద బీమా పథకం వ్యక్తిగతంగా తనకు బాగా తృప్తినిచ్చిందని తెలిపారు.

విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారని, అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చామన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇంధనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయని, హోదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు. ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుందని, గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు.విద్యుత్తు సిబ్బందిలో నమ్మకం, ధైర్యాన్ని ఇవ్వడం కోసం ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేకుండా ఈ పథకాన్ని తీసుకువచ్చామని స్పష్టం చేశారు. దీనిద్వారా ఉద్యోగుల్లో మనోధైర్యం పెరుగుతుందని, ప్రభుత్వం పైన నమ్మకం కలుగుతుందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్‌బిఐలో ఖాతా తెరిచిన విద్యుత్ ఉద్యోగులకు కేవలం ప్రమాద బీమానే కాకుండా పెళ్లి, విద్యా పరమైన ఆర్థిక సహాయంలోను రుణాలు అందించి చేయూత ఇవ్వనున్నారని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 80 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. ఈ ఖాతా తెరిచిన ఉద్యోగులు అకౌంట్ లో జీరో బ్యాలెన్స్ ఉన్నప్పటికీ సేవలు వినియోగించుకోవచ్చుని వెల్లడించారు. ఏటీఎం కార్డు, చెక్ బుక్ సేవల పైన ఎటువంటి చార్జీలు ఉండవని తెలిపారు.సహజ మరణానికి పది లక్షల వరకు ప్రమాద బీమా : సహజ మరణం చెందితే పది లక్షల వరకు ప్రమాద బీమా ఉంటుందని, ఉద్యోగితోపాటు నలుగురు కుటుంబ సభ్యులకు కలిపి 20 లక్షల వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. యూనివర్సిటీ నుంచి బయటికి వచ్చిన తర్వాత 1990లో తాను ఒక జాతీయ బ్యాంకుకు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. ఆనాడు విద్యా రుణం ఇవ్వాలంటే అనేక నిబంధనలు ఉండేవని, అర్బన్ ప్రాపర్టీ, నెలవారి జీతం వచ్చే వారికే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చే వారిని వివరించారు. విద్యార్థుల బాధలను స్వయంగా చూసినవాడిగా నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతోమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారని, వారందరికీ రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రూరల్ ప్రాపర్టీ, నెలవారి జీతం లేకున్నా ఎడ్యుకేషన్ లోన్ ఇవ్వాలని బోర్డులో తీర్మానం పెట్టి తాను ఆమోదింప చేశానని గుర్తు చేశారు. నాటి ప్రతిపాదనల మూలంగా డాక్టర్ పట్టాభి ఎడ్యుకేషన్ లోన్, డాక్టర్ పట్టాభి కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలు వెలుగులోకి వచ్చాయని ఆనాడు రవీంద్రభారతిలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ప్రారంభించామనిడిప్యూటీ సీఎం నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈనాటి చదువులకు రెగ్యులర్‌గా జీతాలు వచ్చే వారు కూడా ఆ ఖర్చులు భరించలేని స్థాయిలో ఉన్నారని తెలిపారు.

తాజా పథకంలో విద్య, వివాహ రుణంలో ఉద్యోగస్తులకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి ఉద్యోగం నుంచి సీఎం డి వరకు వర్తించే ఈ పథకాన్ని తీసుకురావడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి తృప్తినిచ్చే కార్యక్రమం అన్నారు. రాష్ట్ర దేశ అభివృద్ధికి అత్యంత ఎక్కువగా ఉపయోగపడే శాఖ విద్యుత్ శాఖ అన్నారు, ఏ ఉత్పత్తి జరగాలన్న విద్యుత్ అనివార్యం అని, మనిషి బతకడానికి అవసరమయ్యే ఆక్సిజన్ కొద్దిసేపు ఆగితే ఎంత ప్రమాదమో విద్యుత్ సరఫరా కొద్దిసేపు ఆగిన కూడా అంతే ప్రమాదం అన్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయని తెలిపారు. 2023 తో పోలిస్తే 2025 లో పీక్ డిమాండ్ 17,162 మెగావాట్లు వచ్చిందని, గతంతో పోలిస్తే 2000 మెగావాట్ల డిమాండ్ అదనంగా పెరిగిన విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా రాష్ట్ర విద్యుత్ సిబ్బంది చూసుకున్నారని ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా రకరకాల ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రారంభం అయ్యాయని, రీజినల్ రింగ్ రోడ్డు తో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే వివిధ క్లస్టర్లతో ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడి కోసం అంత హైదరాబాద్‌కు తరలి వస్తున్నారని తెలిపారు.

పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ : తెలంగాణ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, తెలంగాణ రైజింగ్ రైజింగ్ అంటూ అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఉత్పత్తి పెంచడంతోపాటు కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీని సమకూర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో పనిచేస్తుందని వివరించారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక విద్యుత్ పాలసీ లేకపోవడంతో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకబడిపోయామని వివరించారు. ఈ లోటును గుర్తించి ప్రభుత్వం ఏర్పడగానే 2025 న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రంలోని వనరులను వాడుకోవడమే కాకుండా దేశవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వనరుల సమీకరణకు ప్రయత్నం చేస్తున్నామని, 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు.

ఒకవైపు ఉత్పత్తి పెంచుకుంటూనే సరఫరాలో 75శాతం టార్గెట్ కు చేరుకోగానే సరఫరా వ్యవస్థను అప్‌డేట్ చేసుకుంటూ ముందుకు పోతున్నామని, అందుకే అదనంగా రెండు వేల మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా ఈ వేసవిలో విద్యుత్ సరఫరా జరిగిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలు ధైర్యంగా, నమ్మకంగా, భరోసాతో ముందుకు పోతాయన్న విశ్వాసాన్ని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ అగ్రస్థానంలో ఉండాలని సిబ్బంది ఈ లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంధన శాఖ సీఎం డి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

**: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

**జూన్10 (జర్నలిస్టు వార్త):**

ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు.బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, “ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య” అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.“వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి” అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.

“యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన ‘లా ఫిగారో’ పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

(మొదటి పేజి తరువాయి)

ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.

తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

(మొదటి పేజి తరువాయి)

ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్‌ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్‌ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

### సినిమా షూటింగ్‌లకు ఇకపై

# సింగిల్ విండోలోనే అనుమతులు

### : తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

హైదరాబాద్ :**జూన్10 (జర్నలిస్టు వార్త):**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది.

జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

సినిమా థియేటర్లలో తినుబండారాల ధరలను కచ్చితంగా నియంత్రించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

గతంలో ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన 50 ఎకరాల భూమిలో నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో వివరించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను కోరింది. అలాగే, సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని నిర్ణయించారు.ఈ నెల 14న గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

### మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు

### చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు

### భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

హైదరాబాద్ :**జూన్10 (జర్నలిస్టు వార్త):**



కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

(మొదటి పేజి తరువాయి)

నీతి నిజాయితీతో ఒక సమర్ధవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా ‘వన్ నేషన్ వన్ ట్యాక్స్‘ లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోదీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒః÷ూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

----------------

## రైతులు పంట తెగుళ్లపై అవగాహన కలిగి ఉండాలి



**ధర్మసాగర్/జూన్10( జర్నలిస్ట్ వార్త):** రైతు నీటి యాజమాన్య తెగుళ్లు నివాణపై అవగాహణ కలిగి ఉండాలని సహాయ ఆచార్యులు యం హారిక అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని ఉనికిచెర్ల గ్రామములో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమము జరిగింది సహాయ ఆచార్యులు యం హారిక అసిస్టెట్ ప్రొఫెసర్ డి స్వాతి, మండల వ్యవసాయ అధికారి పి రాజేష్ మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కోన్న రశీదులను భద్రపరచుకోవాలని సాగునీటిని ఆదాచేసు కోవాలని రైతులుకు అవగాహన కాల్పించారు.పంటలపై వచ్చు చీడ పీడలలను రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులకు తెలియరచి తగిన సంరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులుకు సూచించారు. ప్రభుత్వం రైతులు పక్షాన పని చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమములో వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉనికిచేర్ల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ దివ్య, వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు కాంత్రి ప్రియా, కురల్, అరసాన్, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## మెనూ ప్రకారంగా నాణ్యమైన మధ్యాహ్న భోజన తయారీచెయ్యాలి





**ధర్మసాగర్/జూన్10 (జర్నలిస్టు వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు , కుక్ కం హెల్పర్లకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీఎం పోషణ్ స్కీం లో భాగంగా రోజువారి మెనూ ప్రకారంగా, నాణ్యమైన మధ్యాహ్న భోజన తయారీ, పిల్లలకు వడ్డించాల్సిన విషయ శిక్షణ శిబిరం, మంగళవారం నిర్వహించారు కార్యశాలను ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మురళి, శ్రీనివాస్ ,సునందల అధ్యక్షవర్గంలో నిర్వహించారు. పథకం ఉద్దేశం, నిర్వహించాల్సిన తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి కాంప్లెక్స్ పరిధిలోని 18 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , కుక్ హెల్పర్లకు తెలియజేయడమే కాకుండా వారిచే ప్రయోగాత్మకంగా నాణ్యమైన భోజనాన్ని తయారు చేయించి , వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.

## భూసేకరణ పూర్తయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ/జూన్10 (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే ప్రాజెక్టుల పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష మంగళవారం జరిగిందికలెక్టర్ భూసేకరణ పూర్తయిన వెంటనే రైతులకు పరిహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్ట్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్ట్, జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్ట్ ల భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపు, భూసేకరణ పురోగతి అంశాలపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవే అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే ప్రాజెక్ట్ లకు సంబంధించి కొనసాగుతున్న భూసేకరణ, పరిహారం చెల్లింపు, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాజెక్ట్ లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ను వేగవంతంగా పూర్తయ్యేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆలస్యం చేయకుండా సంబంధిత రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, నేషనల్ హైవే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో పూలమాల వేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్ భూక్య సమ్మయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండి అఫ్రోజ్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఏసి రెడ్డి శ్రీనివాసరెడ్డి,చిర్ర మల్లయ్య,కుంట రమేష్, అంకం శ్రీను,పాల్వంచ కోటేశ్వర్, వనజారాణి,కళ్యాణ్,శ్రీధర్,ప్రవీణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేశినేని హన్మంతరవు లేని లోటు పుడ్చలేనిది

## :ఎమ్మెల్యే కడియం





**ధర్మసాగర్/జూన్10 (జర్నలిస్టు వార్త):**
హన్మంతరవు లాంటి గొప్ప మిత్రుడు నాకు దొరకడం నా అదృష్టంగా భావిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాంపూర్ గ్రామ వాస్తవ్యులు దేశినేని హన్మంతరవు దశదిన కర్మ రాంపూర్ లోని వినాయక కన్వెన్షన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్. నాగరాజు మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశినేని హన్మంతరవు గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనకు సంతాపం తెలుపుతూ 2నిమిషాలు మౌనం పాటించారు.
అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నా 35ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రతీ సందర్భంలో నా వెంట ఉంటూ నన్ను ప్రోత్సహించారాని తెలిపారు. హన్మంతరవు కేవలం స్నేహితుడు మాత్రమే కాదని కుటుంబ సభ్యుడని అన్నారు. హన్మంతరావు గారితో, వారి కుటుంబ సభ్యులతో విడదీయలేని అనుబంధాలు ఏర్పడ్డాయని అన్నారు. దేశినేని సోదరులు ఇప్పటికీ ఉమ్మడి కుటుంబంగా కలిసి ఉండడం గొప్ప విషయమని, అన్నదమ్ముల అనుబంధానికి నిదర్శనమని తెలిపారు. హన్మంతరవు గారు అందరితో కలిసి, అందరిని కలుపుకుపోయే మృదు స్వభావి అని తెలిపారు. హన్మంతరవు లాంటి గొప్పమిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. హన్మంతరవు లేని లోటు ఎవరూ పుడ్చలేనిదని, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ, సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. హన్మంతరవు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, హన్మంతరవు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేశినేని హన్మంతరవు కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలపై సమాచారం ఇవ్వండి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ జూన్ 10 (జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.
పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దుకు బిజెపి కుట్ర

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి**

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయండి**

**మారుపాక అనిల్ కుమార్**

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




**వరంగల్/జూన్10(జర్నలిస్టు వార్త):**
కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక శివ నగర్ లోని తమ్మెర భవన్ లో విలేకరుల సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శులు మేకల రవి, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సిపిఐ జిల్లా సహా కార్యదర్శి పానస ప్రసాద్ , డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ గార్లతో కలిసి విలేకర్ల సమావేశంలో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారుకాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలు జులై 7, 8 తేదీల్లో పి ఆర్ ఆర్ ఏ సి కన్వెన్షన్ హాల్ , హంటర్ రోడ్ వరంగల్ లో జరగనున్నాయి ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 350 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ ఖిలా వరంగల్ మండల్ కార్యదర్శి రాచర్ల రాజేందర్, డి హెచ్ పిఎస్ ముఖ్య నాయకులుమంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు గార్లు పాల్గొన్నారు

# జోర్దార్‌గా బోనాలు




**హైదరాబాద్ :జూన్10 (జర్నలిస్టు వార్త):**
28 ఆలయాల్లో ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బందులు రావొద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అధికారులను ఆదేశించారు. బడ్జెట్‌కు లోటు లేదని, ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ.20 కోట్లు ఇచ్చామని, బోనాల జాతర ఘనంగా జరపాలని వారు సూచించారు. నిధులు కావాలంటే సిఎం దృష్టికి తీసుకెళ్దామని ప్రభుత్వం సానుకూలంగా ఉందని వారు పేర్కొన్నారు.బోనాలను విజయ వంతంగా నిర్వహించేలా అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసి ముందుకు వెళ్లాలని వారు పేర్కొన్నారు. ఆషాఢ బోనాల జాతర సందర్భంగా మంత్రులు పలు శాఖల అధికారులతో ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డిజిపి జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట్రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.
ఇబ్బందులు ఎక్కడా రావొద్దని, గత సంవత్సరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కే ఇబ్బంది వచ్చిందని ఈసారి అలాంటిది సంఘటనలు పునరావృత్తం కావొద్దని అధికారులకు మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని ఆమె తెలిపారు. జూన్ 26వ తేదీన తొలి బోనం గోల్కొండలో ప్రారంభం అవుతుండగా అనంతరం బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయని మంత్రి పేర్కొన్నారు.ఆషాఢ మాసం మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతుండగా చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని మంత్రి తెలిపారు. గోల్కొండ బోనాలు ముగిసిన తర్వాతి వారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారని, ఆ తర్వాతి నుంచి లాల్‌దర్వాజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# మృగశిర కార్తె ప్రారంభం

## -ఏరువాకలో రైతన్నల బిజీ బిజీ



**సత్తుపల్లి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** ఒకవైపు మృగశిర కార్తె ప్రారంభమైంది మరోవైపు వాతావరణం చల్లబడింది దీంతో ఏరువాక ప్రారంభమైంది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్న రైతులు వ్యవసాయ పనుల్లో యజ్ఞం నిమగ్నమయ్యారు. తెల్లవారుజాము నుంచి రైతులు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. మరికొందరు మెట్ట భూములకు దుక్కులు దున్ని విత్తనాలు పెడుతున్నారు. దుకాణాలు రైతుల రాకతో కలకలాడుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం నకిలీ విత్తనాలపై అవగాహన కల్పిస్తుంది. మెరకచేలల్లో రైతులు భూములలో ఉన్న చెత్తని పిచ్చిచెట్లని, కంప మొక్కలని తొలగిస్తూ పొలం గట్లని సరి చేస్తూఎక్కడ చూసినా బిజీగా ఉన్నారు మరోవైపు సాల్వ నిమిత్తం వరి నారుమడులు సిద్ధం చేస్తూ, కొన్ని చోట్ల బోర్ బావి కింద వరి నారులు పోయడం కూడా జరిగింది. మరికొన్నిచోట్ల మెరకచేలను సిద్ధం చేసి విత్తనాలను పెడుతున్నారు. ఈ సంవత్సరం మిర్చి, పత్తి, మొక్కజొన్న చేలా పై మంచిగా దిగుబడి వచ్చి రేటు కూడా అనుకూలంగా ఉంటుందని రైతన్నలు భావిస్తున్నారు. మరోవైపు వరి పొలాలను సిద్ధం చేస్తూ కనిపించారు. ఏదేమైనా ఈసారైనా వ్యవసాయ అధికారులు పటిష్టంగా నకిలీ విత్తనాలను అరికడతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతన్నలకు ఎరువుల కొరత రాకుండా చూడవలసిందిగా పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ జరగాలి

### -రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ జరగాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగాఅదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా,సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు



**భూపాలపల్లి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ పద్నాల్గవ తారీఖున జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి . నాగరాజు , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , డి.ఎస్.పి సంపత్ రావు , సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు



**హనుమకొండ/జూన్10(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20%పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజి ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి



**సత్తుపల్లి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లో జిల్లా నాయకులు పలువురికి స్థానం దక్కింది. ఈ మేరకు 27 మంది ఉపాధ్యక్షులు,69మంది ప్రధాన కార్యదర్శులతో ఏఐసీసీ నుంచి మంగళవారం జాబితా విడుదల చేసింది. ఇందులో ప్రధాన కార్యదర్శులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సహా పలువురికి చోటు కల్పించారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కుచెందిన మద్దినేని బెబి స్వర్ణ కుమారి, కట్ల రంగారావు, నాగ సీతారాములు జాబితా లో ఉన్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలుతప్పవు

### ఎస్ ఐ ఎ సురేష్



**వేలేరు/జూన్10(జర్నలిస్ట్ వార్త):**వేలేరు మండలంలో ఎవ్వరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని వేలేరు ఎస్ ఐ ఎ సురేష్ మంగళవారం వేలేరు మండల ప్రజలను ఓప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్నలు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తుగా తగు జాగ్రత్త లు తీసుకోవాలని మండలంలో ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నలకు విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తున్న సందర్భంగా రైతులు తప్పనిసరిగా ప్రతి కొనుగోలుపై కచ్చితంగా రషీదులు తీసుకున్నట్లయితే అవి ఒకవేళ నకిలీవి అని తేలిన యెడల సదరు వ్యాపారస్తునిపై పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## ఇంటి స్థల ఆవరణలోనే ప్రహరి గోడ నిర్మాణం చేసుకున్నాం.

### కాళేశ్వరం రాజలక్ష్మి





**వేలేరు/జూన్10(జర్నలిస్ట్ వార్త):**ఇంటి స్థలంలోనే ప్రహరి గోడను నిర్మించుకున్నామని వేలేరు మండల కేంద్రానికి చెందిన కాళేశ్వరం రాజలక్ష్మి, తన కుమారుడు రామ్ చంద్రం తెలిపారు. మంగళవారం తన ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాపై మాకాలనీకి చెందిన ఓవ్యక్తి తన కుటుంబ సభ్యులతో కక్ష్య పూరితంగా మమ్ములను మాకుటుంబ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఉద్దేశంతోనే ఇంటి చుట్టూ ప్రహారి గోడను నిర్మించుకున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ భూమికి సంబందించిన డాక్యుమెంట్లు పరిశీలించి చట్టపరమైన తగు చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## తూర్పారబట్టే యంత్రాలకు భద్రతేదీ..?

### కొనుగోల్లు పూర్తి కావడంతో రోడ్లపై వదిలేసిన వైనం

### వృధాగా పోతున్న లక్షల విలువ చేసే యంత్రాలు



**పర్వతగిరి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూర్పారబట్టే యంత్రాలకు భద్రత లేకుండా పోతుంది. మండలంలోని ఆయా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తూర్పర పడటానికి గాను యంత్రాలు ఇస్తుంటారు. కాగా, ప్రస్తుత సంవత్సరం ప్రతి కేంద్రానికి నూతన యంత్రాలు ఇవ్వడంతో రైతులు తమ ధాన్యాన్ని తాలు, మట్టి గడ్డలు లేకుండా తూర్పురా పట్టుకొని కాంటాపెట్టారు. కొనుగోలు పూర్తి కావడంతో ఆయా కేంద్రాల్లో తూర్పర పట్టే యంత్రాలు రోడ్లపై వదిలేశారు. కొనుగోలు కేంద్రాలన్నీ రోడ్లపై నిర్వహించడంతో యంత్రాలను సైతం రోడ్లపై వృధాగా వదిలేశారు దీంతో లక్షలు విలువ చేసే యంత్రాలు ఎండకు ఎండుతూ, వర్షాలకు తడుస్తూ వృధాగా పడి ఉన్నాయి.

తూర్పారబటె యంత్రాలను కొనుగోలు సమయంలో వాడుకొని అవసరం తీరాక పక్కన పడేయటం ఏమిటని ఆయా గ్రామస్తులు మండిపడుతున్నారు. వచ్చే సీజన్కు యంత్రాలు మరమ్మతులకు గురికాకుండా భద్రపరచాలని డిమాండ్ చేస్తున్నారు.

### గ్రేయిన్ మార్కెట్ కు తరలిస్తాం : ఏపీఎం కృష్ణమూర్తి

మండలంలోని ఆయా గ్రామాల్లో దాన్యం తూర్పురబట్టే యంత్రాలను రోడ్లపై వృధాగా వదిలేయడం పై ఏపిఎం కృష్ణమూర్తిని "జర్నలిస్ట్ వార్త" వివరణ కోరగా... ఆయా కేంద్రాలకు గ్రేన్ మార్కెట్ ద్వారా యంత్రాలను అందించారని, నాలుగైదు రోజుల్లో యంత్రాలను తిరిగి గ్రేన్ మార్కెట్ అధికారులకు అప్పగిస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ముగిసి నాలుగైదు రోజులు అవుతుందని, దానికి సంబంధించిన రికార్డు పనుల్లో కమిటీల బాధ్యులు ఉండడంతో అవి పూర్తయిన వెంటనే యంత్రాలను తరలిస్తామన్నారు. కాగా, ప్రతిసారి యంత్రాలను తీసుకురావడానికి రూ.3000, మళ్లీ అప్పగించడానికి రూ.3000 చొప్పున రవాణా చార్జీలు మహిళా సంఘాల పై పడుతున్నాయని, దీంతో సంఘాలకు భారమవుతుందన్నారు. దీంతో యంత్రాలను తరలించడంలో ఆలస్యం అవుతుందన్నారు.



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
బుధవారం 11 జూన్ 2025

# టీబీ రహిత సమాజానికి కృషి చెయ్యాలి




**తల్లాడ/జూన్10(జర్నలిస్ట్ వార్):** టీబీ రహిత సమాజానికి కృషి చెయ్యాలనిడాక్టర్ రత్నమనోహర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారంతల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రత్నమనోహర్ ఆర్ బి ఎస్ కే డాక్టర్ శ్రీనివాసరావు నిరుపేదలైన ఐదుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందించారు. క్షయ వ్యాధి అనేది ఎక్కువగా పొగ తాగే వారిలో, పొగాకు ఉత్పత్తులు ఉపయోగించే వారిలో, ఒకే నివాసంలో ఎక్కువమంది ఉండటం వల్ల మరియు సరైన పోషకాహారం తీసుకోకుండా ఉండే వారిలో ఎక్కువగా వస్తుంది. క్షయ వ్యాధి ఉన్నవారు మందుల వాడే సమయంలో సరియైన పోషకాహారం తీసుకోనట్లయితే వారికి తొందరగా వ్యాధి నయం కాదన్నారు. సరే అయిన పోషకాహారం తీసుకోవడానికి కొంతమంది యొక్క ఆర్థిక పరిస్థితి అనుకూలించకపోవడం వల్ల వారు పోషకాహారం తీసుకోలేకపోతున్నారు . అందువల్ల వారి కి యొక్క వ్యాధి తొందరగా నయం కాదు అటువంటి నిరుపేదలను గుర్తించి మనసున్న మంచి వారి నుండి పోషకాహారానికి కావలసిన వస్తువులను సేకరించి వారికి అంద చేసినట్లయితే వారు వ్యాధి నుండి తొందరగా కోలుకొని సాధారణ జీవితం గడపటానికి అవకాశం ఉంటుంది కాబట్టి సహృదయం గల దాతలు ఈ యొక్క క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని సరియైన పోషకాహారం అందజేయవలసినదిగా వైద్య సిబ్బంది తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భాస్కర్ పెద్ద పుల్లయ్య మరియు టిబి సూపర్వైజర్ సురేష్ ,సంజయ్, కళావతి పాల్గొన్నారు

# ఎస్ఐ రాజేందర్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు




**రాయపర్తి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** మండల సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ ను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ముద్రబోయిన సుధాకర్,ఎండీ అక్బర్, పెండ్లి సుధాకర్ రెడ్డి, ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఉబ్బని కిషోర్, ఉబ్బని మధు,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి




**రాయపర్తి/జూన్10(జర్నలిస్ట్ వార్త):** భూ భారతి సదస్సులను రైతులు వినియోగించుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి కె సత్యపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోనీ పెరికెడ్,కొత్తూరు గ్రామాలలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై అందరూ అవగాహన కలిగి వుండాలని అన్నారు. భూమి సమస్య లు ఉన్న వారు భూ భారతి లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీవాసరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమారి,ఆర్ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యా రాణి, సర్వేయర్ వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,మురళి, స్వప్న,ఎల్లయ్య, నర్సయ్య,అంకూష్ తదితరులు పాల్గొన్నారు.



# వేం నరేందర్ రెడ్డి ని కలసిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి/జూన్10(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మంగళవారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రజాస్వామ్యం పై ఏపీ ప్రభుత్వం దాడి చేస్తోంది.

**సాక్షి కార్యాలయాలపై దాడులు..కొమ్మినేని అరెస్టును నిరసిస్తూ జర్నలిస్టు సంఘాల ఆందోళన.**

**- ఏపీ ప్రభుత్వం.. పోలీసుల వైఖరిని ఖండించిన నాయకులు - హనుమకొండ కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన.**




**హనుమకొండ/జూన్10 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జర్నలిస్టులు, సాక్షి మీడియా కార్యాలయాలపై పాశవికంగా దాడులు చేస్తూ అక్రమ కేసులు నమోదు చేయడాన్ని హనుమకొండ జిల్లా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఏపీ ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులు పట్టుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం గత సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిలబడిందని ఈ అంశంలో ప్రజలను పక్కదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కక్షగట్టి సాక్షి జర్నలిస్టులు... సాక్షి మీడియా కార్యాలయాలపై అక్రమ దాడులకు పాల్పడుతోందని, అక్రమ కేసులు నమోదు చేస్తోందని అన్నారు. జర్నలిస్టులు మీడియా కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యం పై దాడిగా వారు అభివర్ణించారు. ఇలాంటి దాడులు.. అరెస్టులు వంటి ఘటనలు భవిష్యత్తులో కొనసాగితే సహించేది లేదని ఏపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని పత్రికా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు సీనియర్ జర్నలిస్టులు మేధావులు ప్రజాసంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏపీలో కొనసాగుతున్న రాక్షస చర్యలు ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఆయనను భేషరతుగా విడుదల చేయాలని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వ వైఖరి ...పోలీసుల తీరు ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. పత్రికా కార్యాలయాలపై రాళ్లు... కర్రలతో దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అధికారంలో ఎవరున్నా పత్రికా స్వేచ్ఛను ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉంటుందన్నారు. రాజకీయ దురుద్దేశాలతో జర్నలిస్టులు పత్రిక కార్యాలయాలపై దాడులు తగవన్నారు. ఇది పెడ దోరణలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తాము భావిస్తున్నట్టు తెలిపారు లేదంటే పర్యవసానం అనుభవించాల్సి ఉంటుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) హనుమకొండ జిల్లా అధ్యక్షులు, సాక్షి బ్యూరో ఇన్చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఎడిషన్ ఇంచార్జ్ వరదెల్లి లింగయ్య, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, తెలంగాణ జర్నలిస్టు ఫెడరేషన్ హన్మకొండ శాఖ అధ్యక్షులు టివి రాజు, ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సహాయ కార్యదర్శి పొడిశెట్టి విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు, టీయూడబ్ల్యూజే హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా నాయకులు అంతడుపుల శ్రీనివాస్, సాక్షి వరంగల్ స్టాఫ్ రిపోర్టర్ వాంకే శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు సాయిరాం, సీనియర్ జర్నలిస్టులు బత్తిని రాజేందర్ గౌడ్, కొల్ల కృష్ణ కుమార్ రెడ్డి, నరేష్, ఎ. నరేందర్, జి రమేష్,ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి యాంసాని శ్రీనివాస్, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, కొలనుపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# మాదిగలంతా ఐక్యంగా ఉండాలి



పర్వతగిరి/జూన్10(జర్నలిస్ట్ వార్త): మాదిగలంతా ఐక్యంగా ఉండాలని వరంగల్ జిల్లా ఇన్చార్జిలు ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావు మాది, ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సందె కార్తీక్ లు అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ మాదిగల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఇన్చార్జి లు ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావు మాది, ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సందె కార్తీక్ మాదిగ గార్లు హాజరై ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను వివరించి ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం ఎస్సి,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాల ప్రజలకు సాధించి పెట్టిన సంక్షేమ పథకాలను సమాజానికి చేసిన సేవలను వివరించి జులై 07 న ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ఆరోజు జరుగు జెండా ఆవిష్కరణను అన్ని వర్గాల ప్రజలతో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

**ఎం ఆర్ పి ఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నిక**

**అధ్యక్షులు బర్ల అఖిల్ మాదిగ ప్రధాన కార్యదర్శి బర్ల రాజు మాదిగ ఉపాధ్యక్షులు ఐలపాక రాజ్ కుమార్ మాదిగ.**

కార్యదర్శి బర్ల అశోక్ మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్ల ధర్మన్న మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల సీనియర్ నాయకులు సోమన్న మాదిగ, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు బర్ల రాజశేఖర్ మాదిగ, అయిలపాక ఉప్పలయ్య, బర్ల గాలయ్య,గాదరి ఉప స్వామి,బర్ల రాములు,ఐలపాక రాజబాబు బర్ల ఉప్పలయ్య ,సుగుణమ్మ,అంకమ్మ, ఐలపాక చంద్రమ్మ,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానికులకే ఉద్యోగాలు

**ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు**

**గ్రామసభల అనుమతితోనే అటవీ అధికారుల చర్యలు ఉండాలి**

**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలతో సమీక్షలో మంత్రి సీతక్క**



హైదరాబాద్ :**జూన్10 (జర్నలిస్టు వార్త):** ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే దక్కెలాగా జిఓ నెం.3ను పునరుద్ధరించాలన్న ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి సీతక్క తెలిపారు. వెనకబడ్డ ఉట్నూరు, ఏటూరునాగారం ఐటిడిఎల అభివృద్ధికి రూ. 12 కోట్లు- ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. మంగళవారం మంత్రి సీతక్క అధ్యక్షతన మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవన్ లో గిరిజన, ఆదివాసి ఎంఎల్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ కానున్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్, ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఆదినారాయణ, -ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి ఛైర్మన్ కోట్నాక్ తిరుపతి, -ట్రైబల్ సెక్రటరీ శరత్, ఎస్‌టి గురుకుల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. రూ. 1,000 కోట్లతో రాజీవ్ యువ వికాశం, రూ. 12,600 కోట్లతో ఇందిర సౌరజల గిరి వికాసం, రూ.17,168 కోట్లతో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, వసతి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన వంటి ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ఏజెన్సీ పాంత్రాల్లో అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంఎల్ఎలు మంత్రి దృష్టికి తెచ్చారు. గ్రామ సభల అనుమతులు లేకుండా, పెసా చట్టాలను ఉల్లంఘిస్తు అటవీ అధికారులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వు మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ తెచ్చిన జిఓ నెం.49ను ఉపసంహరించుకోవాలని ఎంఎల్ఎలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ అనుమతి లేకుండానే గ్రామంలో ప్రవేశించి ఫారెస్ట్ ఏరియా పేరుతా భూములను స్వాదీనం చేసుకోవడాన్ని వారు తప్పుపట్టారు. గ్రామసభ అనుమతి లేకుండా గిరిజన గ్రామల్లో, పొలాల్లో అటవీశాఖ అధికారులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. రాజీవ్ యువ వికాసం, ఇందిర సిరి జల వికాసం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పై ప్రదానం గా చర్చ జరిగింది. డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఐటిడిఎల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సాధించుకున్నామన్నారు. ఎస్‌టిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రత్యేక కోటా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరా సౌర జల గిరి వికాసం ద్వారా గిరిజన రైతుల భూముల్లో సిరులు పండించబోతున్నామన్నారు. గిరిజన సంక్షేమ శాఖను ముఖ్యమంత్రి బలోపేతం చేసే దిశలో అడుగులు వేస్తున్నారన్నారని, రూ. 17,168 కోట్లు- కేటాయించారని తెలిపారు. పెసా నిబంధనలకు విరుద్దంగా అటవీ శాఖ తెచ్చిన జిఓ 49 ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్ఎలు కోరుతున్నారన్నారు. వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంట్టామని మంత్రి సీతక్క హామినిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని సిఎం, డిప్యూటీ- సిఎం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయిస్తామని తెలిపారు. మన సంస్కృతితోనే మన అస్థిత్వం కపాడబడుతుందని, అందుకే మన సంస్కృతిని, కళలను కపాడుకునేలా చర్యలు తీసుకుంమని చెప్పారు. గిరిజన విద్యా సంస్థల్లో జాతి గొప్పతనాన్ని చాటేలా మన అటలు, పాటల ద్వారా మన సంస్కృతిని చాటి చెప్పేల చర్యలు తీసుకుందాంమన్నారు. జననం నుంచి మరణం వరకు ఆదివాసుల జీవితాలను అక్షర బద్ధం చేసి భవిష్యత్తు తరాలకు అందిద్దామన్నారు. భద్రాచలం లో ఏర్పాటు- చేసిన -ట్రైబల్ మ్యూజియం తరహాలోనే ఇతర ఐటిడిఎల్లో మ్యూజియంలను, లైబ్రరీలను ఏర్పాటు- చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేక జాబ్ మేళాలను ఏర్పాటు- చేసి యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తామన్నారు. త్వరలో మహబూబాబాద్, ఆసిఫాబాద్లలో జాబ్ మేళాలు ఏర్పాచు చేస్తామని, గిరిజన సంక్షేమ శాఖలో అంతర్ భాగంగా ఉన్న సంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు.